ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 12.04.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యావత్ ప్రపంచానికి భారత దేశం ఆశాజ్యోతిగా నిలిచేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించారు.
2. వక్ఫ్ సవరణ బిల్లు 2025కు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లో జరుగుతున్న ఆందోళనల్లో ఈ రోజు ముగ్గురు మరణించారు.
3. యానిమేషన్ లాంటి రంగాల్లో యువ ప్రతిభను గుర్తించేందుకు భారత మీడియా, ఎంటర్టైన్‌మెంట్ అసోసియేషన్ (MEAI) చేపట్టిన WAVES Anime, Manga Contest హైదరాబాద్ లో జరుగుతోంది.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా హైదరాబాద్ సన్ రైజర్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టుతో మరికాసేపట్లో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తలపడుతుంది.

---------------------

**REV. AMIT SHAH - MAHA**

ఛత్రపతి శివాజీ మహారాజ్ నివసించిన రాయగఢ్ కోటను దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచే రీతిలో అభివృద్ధిపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా ఈరోజు ప్రకటించారు.

శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి సందర్భంగా  మహారాష్ట్రలోని రాయగఢ్ కోటలో ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం అమిత్ షా ఈ ప్రకటన చేశారు. స్వరాజ్యం కోసం చేసే పోరాటం ఎప్పటికీ ఆగకూడదని శివాజీ మహారాజ్ ఆకాంక్షించారని అమిత్ షా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శివాజీ మహారాజ్ ఆశయాలను దీక్షగా అనుసరిస్తోందని, యావత్ ప్రపంచానికి మన దేశం ఆశాజ్యోతిగా మారేలా నిరంతరం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు.

**NSD**

--------------------

**EVE. WB - WAQF VIOLENCE**

వక్ఫ్ సవరణ బిల్లు 2025కు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లో జరుగుతున్న ఆందోళనల్లో ఈ రోజు ముగ్గురు మరణించారు. పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్ లో నిన్నటి నుంచి జరుగుతున్న హింసా కాండ అదుపులోకి వచ్చినప్పటికి ఈ రోజు ముర్షిదాబాద్ లో జరిగిన అల్లర్లలో ముగ్గురు మృతి చెందారు. ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. పశ్చిమ బెంగాల్ లో వక్ఫ్ బిల్లును అమలు చేయబోమని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ముర్షిదాబాద్ అల్లర్ల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది.

**NSD**

--------------------

**REV. CHHATTISGARH - MAOISTS KILLED**

ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి అటవీ ప్రాంతంలో CRPF కి చెందిన కోబ్రా బెటాలియన్, జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ల సంయుక్త బృందం ఈ ఉదయం జరిపిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో ఇరు వర్గాలకు కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు నక్సలైట్ల మృతదేహాలతో పాటు భారీ స్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి.

**NSD**

--------------------

**UPI- TECHNICAL ISSUE**

కొన్ని సాంకేతిక సమస్యల వల్ల దేశవ్యాప్తంగా ఈరోజు పలుచోట్ల యూపీఐ లావాదేవీలకు అంతరాయం ఏర్పడినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - NPCI ప్రకటించింది. డిజిటల్ లావాదేవీలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ సామాజిక మాధ్యమంలో పేర్కొంది.

**NSD**

--------------------

**WAVES**

యానిమేషన్ లాంటి రంగాల్లో యువ ప్రతిభను గుర్తించేందుకు భారత మీడియా, ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ (MEAI) చేపట్టిన WAVES Anime, Manga Contest హైదరాబాద్ లో జరుగుతోంది.
యానిమేటెడ్, మంగా, వెబ్టూన్స్, కాస్ప్లే లాంటి రంగాల్లో జాతీయ స్థాయిలో

మొదటిసారిగా 11 నగరాల్లో MEAI ఈ పోటీలు నిర్వహిస్తోంది. తెలంగాణ VFX, యానిమేషన్, గేమింగ్ అసోసియేషన్ (TVAGA) సంయుక్తంగా ఈ పోటీని నిర్వహిస్తున్నామని, వందలాదిమంది అనిమేషన్ ఆర్టిస్టు, గేమింగ్ సంస్థలు ఈ పోటీలో పాల్గొంటున్నట్లు MEAI కార్యదర్శి అంకుర్ భాసిన్ తెలియజేశారు. ప్రపంచ వేదికపై భారత యువజనుల ప్రతిభ ప్రదర్శించేందుకు ఈ పోటీ మంచి వేదిక అని మాజీ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య చెప్పారు.

**-------- బైట్ బీపీ ఆచార్య ---------**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ KNOWLEDGE శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ...

**---------- బైట్- శ్రీకాంత్ సిన్హా -----------**

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన World Audio Visual Entertainment Summit-WAVES లో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలో విజేతలకు వచ్చే నెల ముంబైలో జరిగే WAVES సదస్సులో పాల్గొనే అవకాశం లభిస్తుందని MEAI ఛైర్మన్ సుశీల్ భాసిత్ చెప్పారు.

**MSL**

----------------------------

**BREAK**

**ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని** updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**REV. BJP - ECONOMY - DMK**

అమెరికా విధించిన సుంకాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నప్పటికీ బలమైన మన దేశ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం స్వల్పమేనని బిజెపి పేర్కొంది. భారత ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధమైనదని, అతి వేగంగా అది అభివృద్ధి చెందుతుందని బిజెపి ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లాం ఢిల్లీలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని జాఫర్ ఇస్లాం తెలిపారు.

**NSD**

--------------------

**US - ALIEN ACT**

అమెరికాలో 30 రోజులకు పైగా నివసిస్తున్న విదేశీయులు కేంద్ర ప్రభుత్వంతో రిజిస్టర్ చేసుకోవాలని లేదంటే కఠినమైన పెనాల్టీలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైట్ హౌస్ ప్రతనిధులు హెచ్చరించారు. ఈ పెనాల్టీల్లో భాగంగా జరిమానాలు కట్టాల్సి రావచ్చని జైలుకు వెళ్లాల్సి రావచ్చని లేదా స్వదేశాలకు వెళ్లిపోవాల్సి రావచ్చని కూడా వెల్లడించారు.

**NSD**

--------------------

**PM - DARIPALLI RAMAIAH**

వనజీవిగా పేరుగాంచిన దారిపల్లి రామయ్య మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. మొక్కలు నాటి, కొన్ని లక్షల చెట్లను రక్షించిన

దారిపల్లి రామయ్య స్వయం సమృద్ధికి చిహ్నంగా నిలిచిపోతారని మోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. భూమిని సస్యశ్యామలం చేయడంలో రామయ్య కృషి దేశ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రధానమంత్రి కొనియాడారు.

**NSD**

--------------------

**HANUMAN JAYANTI**

హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. హైదరాబాద్ లో ఈ తెల్లవారుజాము నుంచే భక్తులు ఆంజనేయస్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాల్లో పలు ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శోభాయాత్ర హైదరాబాద్ నగర కమీషనర్ సి వీ ఆనంద్ గౌలిగూడ రామాలయం సందర్శించారు. కాషాయ పతాకాలు ధరించిన వేలాది మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని హనుమాన్ గఢీ ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. సరయు నదిలో పుణ్యస్నానం ఆచరించి రామ మందిరాన్ని కూడా దర్శించుకున్నారు. వారణాసిలోని సంకట్ మోచన్ హనుమాన్ ఆలయంలో హనుమంతుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

**NSD**

--------------------

**SLBC**

తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట SLBC టన్నెల్ ప్రమాద సంఘటనకు ఈరోజుతో 50వ రోజుకు చేరుకుంది. ఫిబ్రవరి 22న టన్నెల్ కుంగడంతో 8 మంది కార్మికులు చిక్కుకుపోగా ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఆరుగురి కోసం వందలాది మంది NDRD, SDF, ఆర్మీ, సింగరేణి, తదితర బృందాల సభ్యులు నిరంతరం సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తాజాగా ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి ఆధ్వర్యంలో ప్రతిరోజు సహాయక చర్యలు చేపడుతున్నారు.

**DESK**

-------------------------

**DAY- IMD-WEATHER**

తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం, యానాం, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో రాబోయే ఐదు రోజుల వరకు తేలికపాటి నుంచి ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, దక్షిణ కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

**NSD**

--------------------

**IPL CRICKET**

లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో ఈరోజు జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో సూపర్ జెయింట్స్ దూసుకుపోతుంది. కడపటి వార్తలు అందేసరికి 15 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది.

హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మరికాసేపట్లో ప్రారంభమయ్యే IPL రెండో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడుతుంది.

**NSD**

--------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

**REV. AMIT SHAH - MAHA**

Union Home Minister Amit Shah today affirmed that both the Union Government and the Maharashtra Government are committed to developing Raigad Fort, the historic seat of Chhatrapati Shivaji Maharaj, as a source of inspiration for the youth of the nation. The Home Minister made the remarks while paying homage and offering floral tributes on the occasion of the 345th death anniversary of Chhatrapati Shivaji Maharaj at Raigad Fort in Maharashtra. Mr. Shah said that Chhatrapati Shivaji Maharaj's enduring message was that the fight for Swaraj (self-rule) must never cease. He added that today, under the leadership of Prime Minister Narendra Modi, the Union Government is faithfully following Shivaji Maharaj’s vision and working tirelessly to establish India as a beacon of hope for the entire world.

**PM - DARIPALLI RAMAIAH**

Prime Minister Narendra Modi has expressed distress over the demise of Daripalli Ramaiah, popularly known as the green crusader. In a social media post, Prime Minister Modi said that Daripalli Ramaiah will be remembered as a champion of sustainability, who devoted his life to planting and protecting lakhs of trees. Mr. Modi added that his tireless efforts reflected a deep love for nature and care for future generations. The Prime Minister said that Daripalli Ramaiah's work will keep motivating the country's youth in their quest to build a greener planet.

**REV. BJP - ECONOMY - DMK**

The BJP has said that despite the nervousness in global economy due to imposition of tariffs by US, the Indian economy is strong and its impact will be very minimal. Addressing media in New Delhi, BJP spokesperson Syed Zafar Islam said that Indian economy is self reliant and it growing at a rapid pace. He said, the policy decisions taken by the Narendra Modi government has contributed in making the Indian economy stong. Mr. Islam also said, while coming to power in 2014, the Narendra Modi government brought economic revolution at the grassroot level. He also highlighted the benefits of Pradhan Mantri Jan Dhan Yojana and MUDRA Yojana. Mr. Islam also said that Mudra Yojana, which has now become a global model for supporting small businesses and entrepreneurship.

**( Byte- Syed Zafar Islam)**

The BJP leader also hit out at the DMK Government in Tamil Nadu over the issue **of alleged** derogatory remarks made by the Forest Minister K Ponmudy against a particular section. Mr. Islam said that the Minister has repeatedly disrespected Sanatan Dharma. **Mr. Islam also demanded State Chief Minister M K Stalin to remove K Ponmudy from the Ministerial post.**

**( Byte- Syed Zafar Islam)**

**REV. CHHATTISGARH - MAOISTS KILLED**

Three Maoists have been killed in an encounter between security forces and Maoists in Chhattisgarh's Bijapur district. A joint team of CoBRA battalion of CRPF, District Reserve Guard and Special Task Force was conducting an anti-Naxal operation in the Indravati forest area. An encounter took place between security forces and Maoists during the operation this morning. Security forces have recovered the bodies of killed Naxalites. Apart from this, a large quantity of arms and ammunition have

also been recovered from the spot. Search operation is still going on in the area.

**US - ALIEN ACT**

In United States, the White House has announced that all foreign nationals residing in the country for over 30 days must register with the federal government or face strict penalties, including fines, imprisonment, and deportation. Under the new rule, foreign nationals, including visa holders and legal permanent residents must carry proof of registration at all times. The regulation applies to individuals staying in the US for more than 30 days and includes newly arrived foreign nationals, who must register within a month of entry if they lack valid documentation. The Department of Homeland Security clarified that individuals entering the US after April 11 are required to register within 30 days. Children turning 14 must also re-register regardless of any prior registration status. The deadline to register under the Alien Registration Act was on April 11.

**IPL-2**

In the second match of the day, Punjab Kings will face Sunrisers Hyderabad at the Rajiv Gandhi International Cricket Stadium in Hyderabad. The match is scheduled to begin at 7:30 PM. Hyderabad has managed to win only one match this season and is currently at the bottom of the table, while Punjab Kings sit in fifth place with six points.

**HANUMAN JAYANTI**

In Uttar Pradesh, devotees are offering prayers in Lord Hanuman temples on the occasion of Hanuman Jayanti. A large number of devotees gathered at Ayodhya's Hanuman Garhi Temple today to celebrate Hanuman Jayanti. People gathered in long queues to offer prayers, chant mantras, and seek blessings from Lord Hanuman. Many devotees also took a holy dip in the Saryu River and visited the Ram Temple as part of their spiritual journey. The atmosphere was filled with devotion, with chants of "Jai Bajrangbali" echoing through the temple premises.

In Varanasi, devotees were seen standing in long queues, patiently waiting for their turn to offer prayers at Sankat Mochan Hanuman Temple. Devotees are taking blessings, participating in prayers, and engaging in traditional rituals like reciting Hanuman Chalisa and Sundarkand. Mass feasts have been also organised at many places in city. Tight security

arrangements have been made in Ayodhya and Varanasi for the safety and smooth darshan of devotees.

**DAY- IMD-WEATHER**

The India Meteorological Department has forecast heavy rainfall over sub-Himalayan West Bengal, Sikkim, Arunachal Pradesh, South Interior Karnataka, Kerala and Mahe today. The same rainfall has been predicted for Assam and Meghalaya during the next 3 days. IMD said that Light rainfall is likely in various parts of West, Central and adjoining East regions of the country till 14th April. IMD has predicted isolated Hailstorm over East Madhya Pradesh and Uttar Pradesh today.

The weather agency forecast light to moderate rainfall accompanied with thunderstorm, lightning over Tamilnadu, Puducherry, Karaikal, Coastal Andhra Pradesh, Yanam, Telangana and Karnataka during the next 5 days. IMD said that heat wave conditions are very likely to continue at some places over West Rajasthan, Gujarat, Punjab and Haryana during the next 4-5 days.

**UPI- TECHNICAL ISSUE**

National Payments Corporation of India (NPCI) has said that Unified Payment Interface-UPI transactions are being declined partially due to some intermittent technical issues. In a social media post, NPCI said that they are working to resolve the issues to ensure smooth digital transactions.

**KGS: MEENU** **EP-I**

**12.04.2025**

**EVE. WB - WAQF VIOLENCE**

Three persons have died due to violence incident in Murshidabad .
In West Bengal, the situation in violence affected areas at Suti, Samsherganj, Jalangi, Lalgola and Dhuliyan of Murshidabad district is under control after violence and arson against the Waqf Amendment Act 2025 yesterday.

West Bengal Chief Minister Mamata Banerjee urged people to stay calm and not to indulge in rioting in the name of religion. She said on her X handle post that people who are indulging in vandalism will be punished. She also stressed that Waqf Amendment Act 2025 will not be implemented in West Bengal.

On the other hand, BJP state president Dr Sukanta Majumdar said central government's intervention in the violence in the Murshidabad district is necessary. He informed the press that he is in touch with the Union Home Minister Amit Shah in this matter. Leader of Opposition Suvendu Adhikari said he has written to the Railway minister Aswini Vaisnaw for NIA investigation for the arson at various railway stations in Murshidabad.

**<><>KALYAN LAHA/KOLKATA/MAIL/1534 HRS**